ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



తూర్పుగోదావరి

16+4

మంగళవారం 10 ఏప్రిల్ 2018


# జేఎన్టీయూకే అభివృద్ధికి కృషి చేశాను

» వీడ్కోలు సభలో వీసీ వీఎస్ఎస్ కుమార్



వీసీకి శుభాభినందనలు తెలుపుతున్న వర్సిటీ డైరెక్టర్ సాయిబాబు

**జేఎన్టీయూకే, ఏప్రిల్ 9:** అధికారులు, సిబ్బంది కృషితో జేఎన్టీయూకే అభివృద్ధికి తన వంతు కృషి చేశానని ఉపకులపతి ప్రొఫెసర్ వీఎస్ఎస్ కుమార్ అన్నారు. సోమవారం ఆయన ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా వర్సిటీలోని సెనేట్ హాల్లో వీడ్కోలు సభ నిర్వహించారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సుబ్బా రావు అధ్యక్షతన . జరిగిన ఈ సభలో వీసీ మాట్లాడుతూ పరిశోధనల పురోగతికి వర్సిటీలో పలుప్రాజెక్టులను చేపట్టామని అన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ప్రారంభించామన్నారు. క్రీడాభివృద్ధికి మౌలిక సదుపాయాలు కల్పించామని తెలిపారు. అనం తరం అధికారులు, సిబ్బంది సమక్షంలో వీసీ కుమార్ దంపతులను ఘనంగా సత్కరించారు. ఓఎస్డీ కేవీ రమణ, వర్సిటీ అధికారులు, డైరెక్టర్లు, ప్రోగ్రాం డైరెక్టర్లు, ప్రిన్సిపాల్స్ అనుబంధ కళాశాలల చైర్మన్లు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# జేఎన్టీయూకే ఇన్‌చార్జి వీసీగా రామకృష్ణారావు



బాధ్యతలు స్వీకరిస్తున్న రామకృష్ణారావు

**జేఎన్టీయూకే, ఏప్రిల్ 9:** జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం(జేఎన్టీయూకే) ఇన్‌చార్జి ఉపకులపతిగా మచిలీపట్నంలోని కృష్ణా విశ్వవిద్యాలయం వీసీ ప్రొఫెసర్ ఎస్.రామకృష్ణారావును నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి అజయ్‌జైన్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. జేఎన్టీయూకే ప్రస్తుత వీసీ ప్రొఫెసర్ వీఎస్ఎస్ కుమార్ సోమవారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ నేపథ్యంలో రామకృష్ణారావు తాత్కాలిక వీసీగా నియమితులయ్యారు.